# వివాహమా... ఉద్యోగమా... ఏది ముందు?

పేరు: కర్రెడ్డి ప్రభాకర్ రావు
పుట్టినతేది: 09-07-1986
సమయం: తెల్లవారుఝామున 4 గంటలకు (బుధవారం)
జన్మస్థలం: నిడదవోలు (పశ్చిమగోదావరి జిల్లా)
ప్రశ్న: నాకు ఉద్యోగం కన్నా ముందు పెళ్ళి అవుతుందా లేక ఉద్యోగంలో స్థిరపడ్డాక పెళ్ళి అవుతుందా? నా రాశి ఏమిటి? దగ్గరి సంబంధం కుదురుతుందా లేక దూరం సంబంధం కుదురుతుందా? అసలు నా పెళ్ళి ఎప్పుడు జరుగుతుంది. దయచేసి తెలియజేయగలరు.

2013 నుంచి 2014 లోపల వివాహానికి అనుకూలం. అదే సమయం ఉద్యోగానికి సైతం అనుకూలంగా వుంది.

పరిహారాలు:

★ ప్రతి గురువారం సాయిబాబా దేవాలయ సందర్శన.
★ శని, గురు హోమం, జపం, శాంతి జరిపించాలి.
★ డైమండ్ (11 సెంట్లు) ను ఎడమచేతి మధ్యవేలికి ధరించండి.
★ ఈశాన్యం, దక్షిణం తెగటం... అలాగే పెరగటం, వీధిశూల, పాయఖానాలుండటం... ఇవి ఏవీ మీ జాతకానికి సరిపడవు.
★ పగడం, పుష్యరాగం వంటివి చేతికి ధరించినట్లయితే మీకు ఇబ్బంది. అవి తీసెయ్యడం మంచిది.

★★★

పేరు: చామర్తి జయరామ్
పుట్టినతేది: 24 మే 1947
సమయం: ఉదయం 5.30 ని॥
జన్మస్థలం: మోర్త గ్రామం, ఉండ్రాజవరం మండలం, పశ్చిమ గోదావరి జిల్లా
ప్రశ్న: 2001లో వాలంటరీగా రిటైర్ అయ్యాను. ఆర్థిక సమస్యలతో బాధపడుతున్నాను. పరిష్కారం తెలపండి.

మీ జాతకానికి 2012 ఆగస్ట్ దాకా అర్థాష్టమ శని ప్రభావం వలన ఆర్థికంగా సమస్యలు ఉంటాయి. అలాగే నడిచే దశ శుక్ర / శని (2011 నుండి 2014 వరకు). అది కూడా సహకరించదు. ఆర్థికంగా ఎదుగుదలకు మీరు పాటించాల్సిన పరిహారాలు...

★ శనివారం 'నవగ్రహ దేవాలయ' సందర్శన.
★ నీలం + పచ్చ కలిపి ఒక క్యారెట్ పైన కుడిచేతి మధ్యవేలికి ధరించాలి.
★ శని, గురు జపం చేయాలి.
★ 'పడమర' మీకు పనికిరాదు.
★ సొంత ఇల్లయినా, అద్దె ఇల్లయినా పడమర సరిపోదు.
★ పడమర పెరగటం, వీధిశూల, వంపు ఏదీ పనికిరాదు.
అవి సరిచేసుకోండి.

★★★

పేరు: ఎ.రాజేందర్
పుట్టినతేది: 23-01-1978
సమయం: ఉదయం 4.30 ని॥
జన్మస్థలం: సిద్ధిపేట్
చదువు: బీకాం
వృత్తి: ప్రైవేట్ అకౌంటెంట్
ప్రశ్న: సంపాదన కనీస అవసరాలకే సరిపోతుంది. పని స్థిరత్వం లేదు. తరుచూ మారుచున్నాను. పని (జాబ్) స్థిరత్వం ఉండి అభివృద్ధి (సంపాదన) రావాలి. తగిన మార్గం సూచించగలరని నా ప్రార్థన.

2012 ఆగస్ట వరకు అర్థాష్టమ శని వుంది. దానివలన ఈ రకమైన పరిస్థితులున్నాయి.

పరిహారలు:

★ ప్రతి బుధవారం దేవాలయ సందర్శన.
★ బుధజపం అవసరం (సంవత్సరానికి ఒకసారి అలా 2022 వరకు).
★ ఉత్తరముఖం పనికిరాదు.
★ ఎమరాల్డ్ పచ్చ ఉంటే తీసెయ్యండి.
★ వీలైతే కెంపు + పుష్యరాగం కలిపి (ఒక క్యారెట్ పైన్) కుడిచేతి వుంగరం వేలికి ధరించండి.
★ ఉత్తరంలో ఎంట్రెన్స్, ఎక్స్‌టెన్షన్, కట్, క్రాస్, షేప్‌లెస్, టాయిలెట్స్, వీధిశూల వీటిలో ఏవీ ఉన్నా కూడా మీకు కలిసిరాదు. ఒకవేళ ఉంటే సరైన మార్పులు చేయించండి.

★★★

నేను చాలాకాలంగా బయటకు వెళ్లి ఉద్యోగం చేయలేని పరిస్థితిలో నిరుద్యోగంతో ఉన్నాను. నేను చేయగలిగే సులువైన పార్ట్‌టైమ్ నాకు ఎప్పుడు వస్తుంది? ఆర్థిక సమస్యలు ఎప్పుడు పరిష్కారం అవుతాయి? ఎప్పుడు వేరే ఇంటికి వెళ్లిపోయి స్వతంత్రంగా బతుకుతానా తెలుపగలరు.

– రాజేంద్ర, కరీంనగర్

మీరు ఈ క్రింది పరిహారాలు పాటించండి అంతా సర్దుకుంటుంది.

పరిహారాలు...

★ శనీశ్వరునికి తైలాభిషేకం.
★ నల్ల కుక్కకి రొట్టె పెట్టండి.
★ 'క్రీం అచ్యుతానంద గోవింద' అని, 'శ్రీరామ జయరామ, జయ జయ రామ' అని నిత్యం పారాయణ చేయండి.

★★★

ప్రస్తుతం నా ఆరోగ్య విషయము ఎలా ఉన్నది తీసుకోవలసిన జాగ్రత్తలు తెలుపగలరు.

– రాఘవేంద్ర, గుంటూరు

ప్రస్తుతం అష్టమశని నడుస్తున్నది. అంతేకాక శుక్రదశ కూడా ఏలుచున్నది. అందుకే కొన్ని జాగ్రత్తలు తప్పక పాటించాలి.

★ తూర్పు ముఖం పనికి రాదు.
★ కెంపు, డైమండ్ పనికి రాదు.
★ ఆదివారం సూర్య దేవాలయానికి లేదా నవగ్రహదేవాలయ సందర్శన.
★ కుడి చేతి మధ్యవేలికి ఇంద్రనీలం ఒక క్యారెట్ పైన వెండితో ధరించాలి.
★ శని, శుక్ర, గురు గ్రహాలకు శాంతి, హోమం తప్పక చేసి తీరాలి.
★ మీ ఆరోగ్యానికి తప్పక ఆదిత్య హృదయపారాయణ తప్పదు.

- డా. ఉదుమూడి పద్మజారాణి
జ్యోతిష్య వాస్తు పండితురాలు

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ..............................
పుట్టిన తేదీ : ..............................
పుట్టిన సమయం : ........................
పుట్టిన వూరు (మండలం) : ..............
ప్రశ్న : ..............................

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం'
'సూర్య' ఆదివారం
సూర్యసౌధ, ప్లాట్ నెం: 22, రోడ్ నెంబర్: 5, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33,
ఫ్యాక్స్: 040 2360 0024
sunday@suryaa.com